ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
బుధవారం,జూన్, 03,2026 పేజీలు : 8

## దామరంచలో నిప్పు అంటూకొని వరి ధాన్యం దగ్ధం


వెల్దుర్తి జూన్ 2 ప్రజా దర్బార్ వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో వరి ధాన్యానికి నిప్పు అంటుకుని 40 కింటాల ధాన్యం దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన నాచారం లక్ష్మయ్య తనకు పండిన 40 కింటల్లా ధాన్యాన్ని గ్రామ సమీపంలోని కొనుగోలు కేంద్రం పక్కన రోడ్డుపై ఆరబెట్టారు. రోడ్డు పక్కనే పెట్టడంతో గాలికి మంటలు వ్యాపించి ఆరబెట్టిన ధాన్యానికి నిప్పు అంటుకుంది చేసినప్పటికీ తీవ్రమైన గాలికిమంటలు వేగంగా వ్యాపించడంతో రైతులకు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో దాన్యం కాలిపోయింది దీంతో తనకు లక్ష రూపాయలు వరకు నష్టం వాటిలిందని రైతు లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు... గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలి...... జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు పంపిణీ..తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు...తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి వివేక్ వెంకట స్వామి**






మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 2: (ప్రజా దర్బార్)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి జిల్లాప్రజలందరికీహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను మంత్రి మహిళలకు అందించారు . శంకరం పేట (ఆర్) మండలం దరిపల్లి గ్రామానికి చెందిన వారికి 5 మంది లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరి పత్రాలు అందించారు. గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలన్నారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మంత్రి అభినందించి , మెమెంటో లు అందజేశారు. వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించి సుదీర్ఘంగా పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,మున్సిపాలిటీ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,గ్రంధాలయల చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# పతాకం ఆవిష్కరణ చేసిన ఎస్ స్వాతి రెడ్డి

రంగారెడ్డి బ్యూరో/షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):– షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా 16వ జిల్లా అదనపు జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని న్యాయవాదులు ఆనాటి తెలంగాణ పోరాటంలో తమ అనుభవాలను, వారి వారి పాత్రలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,




ప్రధాన కార్యదర్శి శ్రీనివాస మూర్తి లతో పాటు బార్ అసోసియేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు మూడవాత్ రాంబల్ నాయక్ కి సన్మానం




రంగారెడ్డి బ్యూరో/షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):– తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి అలుపెరగని పోరాటం చేసి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు నీళ్లు, నిధులు,నియామకం కావాలని నిరంతరం వీరన్న స్ఫూర్తితో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.నేడు తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా షాద్నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారునిగా నను గౌరవించి సన్మానించిన షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ కి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అదే విధంగా ఉద్యమకారులందరికీ ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావం శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ఫలితమే తెలంగాణ రాష్ట్రం:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి బ్యూరో/షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):– తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించి, వారి త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సేవలు




చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మెండే కృష్ణ, కోస్గి శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, నాయకులు చేగూరి వేణుగోపాల్, వెంకట్ రెడ్డి, జామీ, నరసింహా రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయం ఎదుట ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొమిన్‌పేట జూన్ 2 (ప్రజా దర్బార్. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మొమిన్‌పేట ఐకెపి కార్యాలయం ఎదుట ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీఎం మధుకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతలో ఐకెపి పాత్రపై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు, వివోఏలు, ఐకెపి సిబ్బంది వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:సర్పంచ్ కల్లెట్ల లింగయ్య

కొట్టాల, జూన్ 2 (ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొట్టాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనగాం నరసమ్మ, వార్డు సభ్యులు గంట



రాజు, గంట అంజయ్య, పంచాయతీ కార్యదర్శి సయ్యద్, అంగన్‌వాడీ టీచర్ కల్లెట్ల రజిత, మహిళా సంఘం అధ్యక్షురాలు గంట ఉమారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడాయి.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం,జూన్02(ప్రజాదర్బార్):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చంద్రమౌళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చం రావు,ఏఎంసీ డైరెక్టర్ అల్గాం నిర్మల-పాపన్న,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మాజీ సర్పంచులు రాపల్లి రామన్న,తాటి పాముల వకులారాణి-శంకర్,తూటి రజిత-రఫీ,మాజీ



ఉపసర్పంచ్ కలవేన శ్రీనివాస్,వార్డు సభ్యులు కుక్కల చందు,మేదరి శేఖర్,బీసీ సెల్ అధ్యక్షుడు జక్కుల రమేష్,కిసాన్ సెల్ అధ్యక్షుడు రాపల్లి సురేందర్,గ్రామ సహాయ కోశాధికారి గుడి రాములు,సీనియర్ నాయకులు మారం నారాయణరెడ్డి,గుడి కొండాల్ రెడ్డి,అల్లం దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు



నిర్మల్,జూన్ 2(ప్రజాదర్బార్) జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి, జాతీయ గీతపాలన చేశారు.పలువురు పాఠశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు పంచి, మిఠాయిలు అందించారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - ఖుదాబక్ష్‌పల్లి సర్పంచ్ పందుల జయలక్ష్మి పాండు గౌడ్

మర్రిగూడ, జూన్ 2 (ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మర్రిగూడ మండలంలోని ఖుదాబక్ష్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి పాండు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం,



తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన వెనుక ఉన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ అమరవీరులకు నివాళులర్పించారు.గ్రామంలో దేశభక్తి నినాదాలు, తెలంగాణ ఆత్మగౌరవ గీతాల మధ్య వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

## వాడవాడలా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్,2, తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్, ఉషోదయం కాలనీ, గాజులరామారం మరియు గాంధీ నగర్‌లలో నిర్వహించిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రం

## చేవెళ్లలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చేవెళ్ల, జూన్ 02 (ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.



రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## ...ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ వేముల వీరేశం









నిర్మల్, జూన్ 2(ప్రజాదర్బార్, ప్రతినిధి) కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




చండూరు జూన్ 02 ( ప్రజా దర్బార్ ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, చండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జాతీయ పతాకం ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడి ప్రజలందరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం , మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, శ్రీమతి జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ , కో–ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్ , వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఏ. జగన్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం . అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, ఆర్ పి లు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..!

## -- జెండా ఎగరేసిన మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్



హుస్నాబాద్ జూన్ 2 (ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోతారం ఏస్ లో భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ అధ్యక్షులు సంపత్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైన వీరులకు నివాళులర్పించి, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా సిద్దిపేట అధ్యక్షులు బొమ్మగాని సతీష్ మాజీ ఎంపీటీసీలు బాణాల జయలక్ష్మి కుంట మల్లయ్య వంగ శ్రీనివాస్ రెడ్డి బైరి అరుణ్ బూతగడ్డపు బాలరాజు రత్నాకర్ రెడ్డి వెంకటేష్ కిషన్ బొమ్మగాని ఈశ్వర్ కొలిపాక కిరణ్ గుగులోతు రాములు మట్టెల రంజిత్ కుమార్ సున్నపు రమేష్ పరశురాములు విద్యార్థి విద్యార్థినులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

# మల్యాల బిజెపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మల్యాల/జూన్, 02 (ప్రజా దర్బార్ ) జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ మొదటి నుంచే మద్దతు తెలిపిందని, పార్లమెంట్లో తెలంగాణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ సహకారం అందించడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్ర సాధనలో బీజేపీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.అలాగే తెలంగాణ కోసం పోరాడి అమ రులైన వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షిం చారు.ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. ప్రధాన కార్యదర్శి పిల్లి రాజ శేఖర్. బూత్ అధ్యక్షులు జనగం రాములు. నీలం రవి . రత్త కిషన్. జిల్లాల రమేష్. గుండేటి గంగారం. పందిరి మహేష్. గంగిశెట్టి రాజేశం. గాండ్ల భూమేష్. బుధారపు శంకర్. కుక్కుల అశోక్. మెరుగు గంగారం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ: డాక్టర్. కాంచనలత

చేవెళ్ల, జూన్ 2(ప్రజాదర్బార్ ): తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచనలత అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన చారిత్రక పోరాటాన్ని స్మరించుకున్నారు. ఉద్యమ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అధ్యాపకులు రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరించారు.కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎం.ఎ. మాలిక్, డా. ఎన్. విజయలక్ష్మి, జి. మహేందర్ గౌడ్తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాదర్గుల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాదర్బార్, బాలాపూర్, జూన్ 02: మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పిల్లలకు వృద్ధులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగర్గుల్ మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మర్రిజగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ ఇంద్రవల్లి యాదయ్య, కుమార్ గౌడ్, నాయకులు రామోజీ నరేష్ చారి, కొండా విజయ్ కుమార్, రవి యాదవ్, యశ్వంత్ చారి, దండు యాదయ్య, దండు లక్ష్మణ్, రమేష్ యాదవ్, పెంటయ్య యాదవ్, కొవ్వా లింగం యాదవ్, శశిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

# తెలంగాణ రాష్ట్రానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపు





భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 2, ప్రజా దర్బార్ : తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన సంస్థలలో ఒకటైన సింగరేణిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లడం రాష్ట్రానికే గర్వకారణమని సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి( ఐఏఎస్) పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉద్యోగులందరూ తమ బాధ్యతలను అంకితభావం, నిబద్ధతతో నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ.. సింగరేణి కేవలం తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తోందని, క్రమంగా అంతర్జాతీయ స్థాయిలో తన ఉనికిని చాటుకునే విజన్‌తో సంస్థ పనిచేయాలని అన్నారు. ఎందరో యువకులు, నాయకులు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించిందని ఆయన కొనియాడారు. సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు ఉందని హైలైట్ చేస్తూ.. ఓపెన్‌కాస్ట్ మరియు భూగర్భ గనులలో యంత్రాలను గరిష్ఠంగా ఉపయోగించుకుంటూ, ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో కార్యకలాపాలు, నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశానికి ముందు, డాక్టర్ జ్యోతి తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి, మరియు ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా.. సంస్థలో విశేష సేవలు అందించిన ఉద్యోగులను ప్రముఖులు ఘనంగా సత్కరించారు. అవార్డులు అందుకున్న వారిలో: ఎల్. శ్రీనివాస్, ఏజీఎం (పర్చేజ్),వై. లక్ష్మీనారాయణ,ఎంబీ డ్రైవర్లు,. రుద్రమ్మ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్ & ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్ & మార్కెటింగ్) టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆకాంక్షల సాధన దిశగా కాంగ్రెస్ పాలన...

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




తుర్కయంజాల్ జూన్ 2 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తితో, ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన రాష్ట్రావతరణ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మొదట రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక వేడుకలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, పోలీసు శాఖ అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు చెక్కులు, ఇతర సహాయాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల స్టాళ్లను మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యక్రమం అనంతరం ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకల్లో మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు ఉన్నాయని గుర్తు చేశారు. అప్పటి సోనియా గాంధీ సంకల్పం వల్ల తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణ దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.

సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సంగీత సాధనతో గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన ప్రొఫెసర్ కట్ట యాదగిరి

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, జూన్ 02: అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట యాదగిరి కీబోర్డ్ వాయిద్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు. ఆయన మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 2న జరిగిన అంతర్జాతీయ సంగీత కార్యక్రమంలో ఈ రికార్డు నమోదైంది. ఈ కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కళాకారులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల పర్యవేక్షణలో ఆయన విజయవంతంగా ప్రదర్శన పూర్తి చేశారు. అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆయన సాధనను అధికారికంగా గుర్తించింది. ఈ నెల మే 29న గచ్చిబౌలిలోని విక్టరీ స్టేడియంలో నిర్వహించిన "అచీవర్స్ మీట్" కార్యక్రమంలో ఆయనకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌కు చెందిన యాదగిరి సాధించిన ఈ విజయం హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచింది. ఆయన విజయం యువతకు, విద్యార్థులకు, సంగీత సాధకులకు స్ఫూర్తిదాయకంగా మారింది.



# ఎస్సీ, ఎస్టీ చట్టం దుర్వినియోగమా..?
# రాజకీయ ప్రతీకారానికి రిపోర్టర్లే లక్ష్యమా..?




మర్రిగూడ, జూన్ 2 (ప్రజాదర్బార్): ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ బాధితుల వాదనలను వార్తల రూపంలో ప్రచురించే విలేకరులపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలు బాధితులు చేసిన ఆరోపణలు, ఫిర్యాదులు, స్థానిక పరిస్థితుల ఆధారంగా రూపొందుతాయి. వార్తలో వచ్చిన ప్రతి అంశం తుది సత్యమని కాకుండా, సంబంధిత పక్షాల ఆరోపణలు, వాదనలు ప్రజల ముందుకు తీసుకురావడమే మీడియా బాధ్యత. ఆ ఆరోపణలు తప్పని భావిస్తే సంబంధిత వ్యక్తులు మీడియా సమావేశాలు నిర్వహించి తమ వాదనను ప్రజలకు వివరించే అవకాశం ఉంది. అలాగే పరువు నష్టం జరిగిందని భావిస్తే గౌరవ న్యాయస్థానాలను ఆశ్రయించి చట్టబద్ధమైన మార్గాల్లో న్యాయం పొందే అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిని పక్కనపెట్టి నేరుగా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించడం, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఆయుధంగా ఉపయోగించి విలేకరులను భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ చట్టం అనేది సామాజికంగా అణచివేతకు గురైన వర్గాల రక్షణ కోసం రూపొందించిన శక్తివంతమైన చట్టం. అలాంటి చట్టాన్ని రాజకీయ విభేదాలు లేదా వార్తలపై అసహనం కారణంగా ఉపయోగించడం వల్ల అసలు బాధితులకు అందాల్సిన న్యాయం దెబ్బతినే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వార్త నచ్చకపోతే వివరణ ఇవ్వాలి, వాస్తవాలను ప్రజల ముందుంచాలి. కానీ విలేకరుల గొంతు నొక్కేందుకు కేసులనే మార్గంగా ఎంచుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నాయకులు విమర్శలను సహించాలి గానీ, భయపెట్టే చర్యలకు దిగకూడదని ప్రజలు కోరుతున్నారు. ”ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ప్రలోభాలు చూపినా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ధర్మం. వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వండి, మీ వాదనను కూడా ప్రచురిస్తాం. కానీ వార్తలు రాయకుండా భయపెట్టే ప్రయత్నాలు మాత్రం ఫలించవు” అని పలువురు విలేకరులు పేర్కొంటున్నారు.

## రాష్ట్ర గవర్నర్ కలిసిన చాకరి మెట్ల మెట్ల దేవస్థానం చైర్మన్ ఫౌండర్ ఆంజనేయ శర్మ



శివ్వంపేట, జూన్ 2 ( ప్రజా దర్బార్ ) :శివ్వంపేట మండల పరిధిలోగల చాకరిమెట్ల ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల, కలిసి చాకరిమెట్ల దేవస్థానము ప్రాంగణములో మునుముందు నిర్మించదలచిన నమూనా ప్రతిమను బహుకరించిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానము ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ భాస్కరాయిని ఆంజనేయ శర్మ, పద్మశ్రీ, పద్మభూషణ్, ఠాగూర్ అవార్డ్, గౌరవ డాక్టరేటు గ్రహీత అనిల్ రామ్ సుతార్,ప్రతిమను అందజేశారు. ప్రపంచములోనే ప్రసిద్ధి గాంచిన అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్మాణం, తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు అంబేద్కర్ విగ్రహములు మరియు ఎన్నో ప్రతిష్టాత్మక విగ్రహాలు తయారు చేసిన రామ్ సుతార్ ఆర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా ఈ ప్రతిమను తయారు చేసినట్లు తెలిపినారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ
# దినోత్సవ వేడుకలు:మువ్వన్నెల రెపరెపలు





కౌడిపల్లి ... జూన్. 02 (ప్రజాదర్బార్) మండల కేంద్రమైన కౌడిపల్లి లో మండల పరిధి ఆయా గ్రామ పంచాయతీలలో మంగళవారం రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు .మండల కేంద్రమైన కౌడిపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ ఎంపిడిఓ కార్యాలయం డి ఎల్ పి ఓ సాయిబాబా, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి ,పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డి ఈ,ఈ రాధిక లక్ష్మి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, వెటర్నరీ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఫర్హీన్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖ అధికారులు మండల గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ఎంపీఓ రామారావు ,మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు , చిలుముల రాజీ రెడ్డి, సందీప్ కుమార్,లక్ష్మీ శరత్,మాధవి మహేష్,బొంతమ్మ సంగప్ప,ప్రశాంత్, దేవేందర్ ,,రమేష్ నాయక్ , నాయకులు పునరీకం గౌడ్ ,రమేష్ గౌడ్, సత్య నారాయణ గౌడ్ రాగుల భూమయ్య పటేల్, రమేష్ ఆయా శాఖల అధికారులు మండల పరిధి గ్రామాలసర్పంచులు ,అంగన్ వాడీ టీచర్లు, పాల్గొన్నారు

## అంబరాన్నంటిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

దోమకొండ జూన్ 02 ( ప్రజాదర్బార్ ) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల వ్యాప్తంగా మంగళ వారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక సంబరాలు అంబరాన్నం టాయి. జాతీయ పతాకాలు రెప రెప లాడాయి. ఇందులో భాగంగా పలు ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. తహసిల్దార్ కార్యా లయం వద్ద తహసిల్దార్ స్వప్న ఎంపీడిఓ కార్యాల యంలో నీరుడి ప్రవీణ్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఐరేనీ నరసయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎంపీపీ కార్యాల యం వద్ద బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ జెండా ను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ పలు ప్రభుత్వ కార్యాలయా లలో పాఠశాల కళాశాల పోలీస్ స్టేషన్ లలో జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పించారు.



# 'కాశ్మీర్ టూర్' ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించిన వేదకుమార్



హైదరాబాద్, జూన్ 02 (ప్రజా దర్బార్) : ప్రముఖ రచయిత డా.ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'కాశ్మీర్ టూర్ : ఎసిన్షియల్స్ అండ్ ఎక్స్ పీరియన్సెస్' అనే ఆంగ్ల పుస్తకాన్ని హిమాయత్ నగర్ లోని నిలోఫర్ కేఫ్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్ తోకలసి డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ మనికొండ వేదకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తెచ్చిన డా.ద్యావనపల్లి సత్యనారాయణ కాశ్మీర్ పర్యటన అనుభవాలను పుస్తక రూపంలో అందించడం అభినందనీయం అన్నారు. కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్ మాట్లాడుతూ రచయిత చరిత్ర, పర్యాటక రంగాల్లో చేసిన ప్రామాణిక రచనలు యువతకు ఉపయోగ పడతాయని అన్నారు. రచయిత డా.ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాశ్మీర్ భూలోక స్వర్గమని, ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా సందర్శించాలని కోరారు. కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన రవీందర్ తన 40వ జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయరచయిత చరణ్ అర్జున్, లెక్చరర్ ముత్తినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అభివృద్ధికి సహకారం అందిస్తాం మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్

జగిత్యాల, జూన్ 2, (ప్రజాధర్బార్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లాకు విచ్చేసిన మొహమ్మద్ అజారుద్దీన్ను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి శ్రీనివాస్ మంత్రి కి పుష్పగుచ్ఛం అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగిత్యాల పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన, ప్రజా అవసరాల తీర్చడం, అభివృద్ధి పనుల వేగవంతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సహకారం అందించాలని మంత్రి ని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, జగిత్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని, పట్టణ అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, జగిత్యాల పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం మరింత పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తమైంది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్, 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం సూరారం లో ని ఐఎన్టీయూసీ కార్యాలయంలో తెలంగాణ ఐ ఎన్ టి యు సి హెచ్ఎంటి కార్మిక నాయకుడు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం. జాతీయ జెండాను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను ఆవిష్కరించి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది బలిదానంతో తెలంగాణ సాధించుకున్నామని బలిదానాలు చూడలేక కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ తెలంగాణ ప్రకటించిందని గుర్తు చేశారు సాధించుకున్న తెలంగాణను టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణను దోచుకున్నారని గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు యువకులు, విద్యార్థులు దగాపడ్డారని అన్నారు దగాపడ్డ తెలంగాణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల ఆశయ సాధనంతో ప్రతి పేదవాడికి విద్య వైద్యం ఆరోగ్యం ఆసరా పింఛన్ పేదవానికి సన్న బియ్యం శ్రీ శక్తి ఆర్థిక వనరులు ఉండడానికి ఇల్లు సబ్బండ వర్గాల సంక్షేమమే దేయంగా ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందని అన్నారు అమరవీరుల ఆశయ సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీను సర్వ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు ఆర్ఎం రాజు ఐ ఎన్ టి యు సి గ్రేటర్ అధ్యక్షులు చాంద్ పాషా జాతీయ ఆర్గనైజర్ నడిమింటి నాగరాజు హెచ్ఎంటి నాయకులు కృష్ణ ఐ ఎన్ టి యు సి మహిళ కార్మికులు లలిత అచ్చమ్మ సీత సువర్ణ సరిత తదితరులు పాల్గొన్నారు,

# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



మద్దూర్, మున్సిపాలిటీ జూన్ 2 ప్రజా దర్బార్ మద్దూరు: మున్సిపాలిటీ పరిధిలోని, వివిధ వార్డులో నూతనంగా నిర్మించిన 10 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం మంగళవారం చేశారు, అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం పేదలవరం సొంతింటి కలను సాకారం చేసుకోవడానికి అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించడం అభినందియమని పేర్కొన్న గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు ఇంకా గృహ నిర్మాణం పూర్తి కానీ లబ్ధిదారులు కూడా త్వరగా తమ ఇందాక నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు, గృహప్రవేశంలో పాల్గొన్న అతిథులకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, శాలవాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, పల్లె గడ్డ జీడి వెంకటయ్య, కౌన్సిలర్, ఎండి మౌలానా, కో ఆప్షన్ సభ్యురాలు కూనే విజయలక్ష్మి నాయకులు, కే నర్సింహులు గౌడ్, ఎండి రియాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు,

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## -భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం - ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక, జూన్ 02, ప్రజాదర్బార్: పినపాక మండల ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం జాతీయ జెండాను ఎగురవేసి, రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన తెలంగాణ తల్లి, తెలంగాణ ప్రధాత సోనియా గాంధీని, తెలంగాణ అమరవీరుల త్యాగాలనుఈ సందర్భంగా స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన, తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తుందని, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ భీమా, కొత్త పెన్షన్లు, మహిళా సాధికారత, రైతు సంక్షేమ కార్యక్రమాలు వంటి పథకాల అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబర్తిని శ్రీనివాసరావు, ఎస్టి సెల్ అధ్యక్షులు యాలం బుచ్చిబాబు,పినపాక మాజీ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్వతంత్ర రెడ్డి, కంది విజయ్, పేరం వెంకటేశ్వర్లు, సర్పంచులు అరికెల అలివేలు, తోలెం స్వప్న, ఉపసర్పంచులు , దాట్ల రాజేష్, నిట్ట శిరీష, బోడ తిరుపతి, కొమరం ధనలక్ష్మి, పినపాక మండల కాంగ్రెస్ యువజన నాయకులు కొండేరు సంపత్, తోలెం అర్జున్, మార్తా మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవ

# సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

## యు.పి.ఐ క్యూఆర్ కోడ్ సేవల ప్రారంభం






మహబూబునగర్, జూన్ 2( ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం బ్యాంకు ఖాతాదారులకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత సులభతరం చేసే ఉద్దేశంతో ప్రారంభించిన యు పి ఐ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని బ్యాంకు చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మంగళవారం ప్రారంభించారు. ఇటీవల జిల్లా సహకార కేంద్ర బ్యాంకు తన ఖాతాదారులకు యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపు సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ సేవల ద్వారా ఖాతాదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం తదితర ఇతర యూపీఐ యాప్ ల సహాయంతో సులభంగా నగదురహిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల ఖాతాదారులకు కూడా ఆధునిక బ్యాంకింగ్ సేవలను చేరవేయాలని లక్ష్యంతో బ్యాంకు ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా బ్యాంకు చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త మాట్లాడుతూ.. డిజిటల్ బ్యాంకింగ్ సేవల విస్తరణ ద్వారా ఖాతాదారులకు వేగవంతమైన సురక్షితమైన అలాగే పారదర్శకమైన సేవలు కుందుతాయని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలు ఖాతాదారులకు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సి ఈ ఓ కె రవికాంత్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఏ జ్యోతి రాణి, జిల్లా సహకార అధికారి డి కృష్ణ, డీజీఎంలు, ఏజీఎం లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



చిట్యాల జూన్ 02(ప్రజాదర్బార్)తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో మనోహర్, పోలీస్ స్టేషన్లో సిఐ నాగరాజు, ఆయా కార్యాలయాలలో జాతీయ పతాకన్న ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ పోరాటాలు,త్యాగాలు,ఉద్యమాలు,ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్ అభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రంలో ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు సాకారం అయ్యాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు,నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లిలో ఘనంగా

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శామీర్ పెట,జూన్02(ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ జాము రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకునివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు మరియు పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జాము రవి తెలిపారు.

అనంతరం వ్యవసాయ సహకార సేవా కేంద్రం ఆవరణలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమం, సాగునీటి రంగం, వ్యవసాయ అభివృద్ధికి విశేష ప్రాధాన్యత లభించిందన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రైతుల పాత్ర ఎంతో కీలకమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయవచ్చని మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ , కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, సహకార సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, రైతులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.



## విద్యా ప్రతిభ, సామాజిక సేవలకు కేఎల్ యూనివర్సిటీకి జాతీయ పురస్కారాలు

హైదరాబాద్, జూన్ 02 (ప్రజా దర్బార్) : కొనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(కేఎల్ఈఎఫ్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి బెంగళూరులో జరిగిన ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అండ్ కాన్ఫరెన్స్-2026లో రెండు జాతీయ పురస్కారాలు లభించాయని యూనివర్సిటీ చాన్స్‌లర్ కొనేరు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరఫున స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(ఎస్ఏసీ) డైరెక్టర్ పి.సాయి విజయ్ అవార్డులను స్వీకరించారని తెలిపారు. కేఎల్ఈఎఫ్‌కు 'ట్రస్టెడ్ అండ్ విజనరీ యూనివర్సిటీ ఆఫ్ ది ఇయర్-2026(సౌత్ ఇండియా)'తో పాటు 'ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ అడాప్టబిలిటీ అండ్ ఇంప్లిమెంటేషన్' అవార్డులు దక్కాయని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆధునిక బోధనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఎస్ఏసీ, స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ ప్రాజెక్టు, సోషల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్, సోషల్ ఇమర్సివ్ లెర్నింగ్(ఎస్ఐఎల్) కార్యక్రమాల ప్రభావాన్ని గుర్తిస్తూ బిగిన్అప్ వెంచర్స్ ఇండియా ఈ అవార్డులను ప్రదానం చేసిందని తెలిపారు.

# జగిత్యాల పోలీసులకు రాష్ట్ర స్థాయి గౌరవంలి --10 మంది పోలీస్ అధికారులకు సేవా పథకాలు

జగిత్యాల, జూన్ 2, (ప్రజాధర్బార్) తె లంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక సేవా పథకం లకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖకు చెందిన 10 మంది అధికారులు, సిబ్బంది ఎంపిక కావడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఎంపికైన అధికారులను అభినందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు సహజంగానే లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు చట్టబద్ధంగా సేవలందిస్తూ ఉన్నత విలువలతో విధులు నిర్వర్తించే వారికి ప్రజల ప్రశంసలతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా దక్కుతుందని అన్నారు. పోలీస్ శాఖలో విశేష సేవలు అందించిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్టాత్మక పథకాలకు ఎంపిక కావడం గౌరవప్రదమైన విషయమని ఎస్పీ తెలిపారు. ఇలాంటి అవార్డులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందికి స్ఫూర్తినిస్తాయని, విధుల్లో ప్రతిభ కనబరిచి సాధించిన పతకాలు జీవితాంతం మధుర జ్ఞాపకాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సేవా పథకాలకు ఎంపికైన అధికారులు అరీఫ్ అలీ ఖాన్ -- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీఎస్బీ, జగిత్యాల టి. సూర్య ప్రకాష్ -- ఏఆర్ఎస్ఐ, డీఏఆర్, జగిత్యాల మొహమ్మద్ అబ్దుల్ కలీమ్ -- హెడ్ కానిస్టేబుల్, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ వీ. రాజయ్య -- హెడ్ కానిస్టేబుల్, సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఆర్. నర్సింగరావు -- హెడ్ కానిస్టేబుల్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్బీ అటాచ్మెంట్) సీహెచ్. శేఖర్ -- హెడ్ కానిస్టేబుల్, మెట్పల్లి పోలీస్ స్టేషన్ ఆర్. శేఖర్ -- హెడ్ కానిస్టేబుల్, డీసీఆర్బీ, జగిత్యాల ఎ. శ్రీనివాస్ -- ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, డీఏఆర్, జగిత్యాల ఎం. కిరణ్ కుమార్ -- పోలీస్ కానిస్టేబుల్, బీర్పూర్ పోలీస్ స్టేషన్ (సీఎంఎస్ అటాచ్మెంట్) కె. జలపతి -- పోలీస్ కానిస్టేబుల్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్బీ అటాచ్మెంట్)

ఎంపికైన అధికారులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా



ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచిందని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

# మండుటెండల్లోనూ తగ్గని ఆధ్యాత్మికత.. పుష్కర ఘాట్లకు పోటెత్తిన భక్తులు!



(?పలిమెల/కాళేశ్వరం జూన్ 1 (ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని భానుడి భగభగలు.. నడినెత్తిన సూర్యుడు.. ఉక్కపోతతో జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడుతున్న పరిస్థితి. కానీ, ఆ దైవచింతన ముందు, భక్తిశ్రద్ధల ముందు ఆ సూర్యప్రతాపం చిన్నబోయింది. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా, పుష్కర స్నానం ఆచరిస్తే జన్మ ధన్యమవుతుందనే నమ్మకంతో వేలాది మంది భక్తులు ఘాట్లకు తరలివస్తున్నారు. ?పవిత్ర నదీ తీరాలన్నీ ఇప్పుడు 'హరహర మహాదేవ', 'పుష్కర మాతా కీ జై' అనే స్మరణలతో మారుమోగిపోతున్నాయి. ?ఇసుక తిన్నెల్లో భక్తజన సంద్రం ?నదీ పరివాహక ప్రాంతాల్లోని విశాలమైన ఇసుక తిన్నెలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నది వైపు వెళ్లే మెట్ల మార్గంలో రంగురంగుల దుస్తులు ధరించిన భక్తులు, మహిళలు, పిల్లలు ఎంతో ఓపికతో ముందుకు సాగుతున్నారు. ఎండ తీవ్రత తగలకుండా ఘాట్ల పరిసరాల్లో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, షామియానాలు భక్తులకు కొంత ఉపశమనాన్ని ఇస్తున్నాయి. నదిలో నీటి మట్టం తక్కువగా ఉన్నప్పటికీ, భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి తమ ఇష్టదైవాలను దర్శించుకుంటున్నారు. ?సౌకర్యాల మధ్యే అసౌకర్యాలు.. అయినా సాగుతున్న యాత్ర ?పుష్కరాల నిమిత్తం ఘాట్ల వద్దకు చేరుకునే దారులన్నీ జనసమ్మర్దంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక దుకాణాలు, పూజా సామగ్రి, తినుబండారాల అంగళ్లు వెలిశాయి. ఎండ నుంచి రక్షణ కోసం భక్తులు గొడుగులు పట్టుకుని, తువ్వాలు తలపై వేసుకుని నడుస్తున్నారు. ?వ్యాపారాల సందడి: ఎండ తీవ్రత వల్ల మజ్జిగ, చల్లటి నీరు, ఐస్క్రీమ్స్, ఫలూదా దుకాణాల వద్ద భక్తులు క్యూ కడుతున్నారు. ?భద్రతా ఏర్పాట్లు: లౌడ్స్పీకర్ల ద్వారా అధికారులు భక్తులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ, గుంపులను నియంత్రిస్తున్నారు. ?ఎండను గెలిచిన భక్తి ?మైదాన ప్రాంతాల గుండా నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ఇసుక వేడికి పాదాలు కాలుతున్నా, భక్తులు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. వృద్ధులు, చిన్న పిల్లలు సైతం ఎంతో ఉత్సాహంతో ఈ పుష్కర సంబరంలో పాలుపంచుకుంటున్నారు. ?ఎండలు ఎక్కువగా ఉన్న మాట నిజమే, కానీ పుష్కరాలు అనేవి ఎప్పుడో ఒకసారి వచ్చేవి. ఈ పవిత్ర సమయంలో నదిలో స్నానం చేయడం మా పూర్వజన్మ సుకృతం. అందుకే ఈ కష్టాన్ని కష్టంగా భావించడం లేదు, అని ఘాట్ వద్దకు వచ్చిన ఒక వృద్ధ భక్తురాలు భక్తిభావంతో పేర్కొన్నారు. ?మొత్తానికి, ప్రకృతి ప్రసాదించిన ఎండ తీవ్రతను సైతం తమ గుండెల్లోని భక్తి జ్వాలలతో అధిగమిస్తూ, భక్తులు పుష్కర స్నానాలను అత్యంత వైభవంగా, శ్రద్ధాసక్తులతో కొనసాగిస్తున్నారు.



## పల్లెల్లో రెపరెపలాడిన జాతీయ జెండా



చిట్యాల జూన్ 02 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలో పలు గ్రామాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా పెద్ద కాపర్తిలో సర్పంచ్ కాటం వెంకన్న, ఆరెగూడెంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, నేరడలో సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎలికట్టె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, వెలిమినేడు పిఏసిఎస్ సెంటర్లో రఘుమారెడ్డి,జాతీయ పతాకాన్ని ఎగరవేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు,దశాబ్దాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతే మన నీళ్లు, నిధులు, నియామకాల స్వప్నం నిజమవుతోందని, గ్రామ గ్రామాన అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ,రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద పాల్గొన్నారు.

## మహిళా శక్తిరైతుసేవకేంద్రాలను ప్రారంభించినమార్కెట్ కమిటీ చైర్మెన్ అండాలు

కొడకండ్ల, జూన్ 02 ( ప్రజాదర్బార్)మహిళా లను మహారాణులను చేసి ఆర్థికాభివృద్ధి చెందేలా చేయడకే కోసమే ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తోందని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లా అండాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంతో పాటుగా రామవరం , ఎడునూతుల గ్రామాల్లో సర్పంచ్ ల ఆధ్వర్యంలో మహిళా శక్తి రైతు సేవకేంద్రాలను ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సంబంధిత ఫెస్టిసైడ్స్ లభిస్తాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా రైతులకు సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్, ఎదడునూతుల సర్పంచ్ ఉమారాణిఅంజయ్య , రామవరం సర్పంచ్ క్రాంతి కుమార్, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏ పి యం నర్సయ్య గౌడ్, ఏ ఓ, ఏ యం సి డైరెక్టర్లు, ఏ ఈ ఓ లు, ఆయా గ్రామాల మహిళా సమైక్య సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం..
# తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో డా. కేశవరావు

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,జూన్02 (ప్రజాదర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లతో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో డా. కేశవరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని వివరించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ గూడులేని పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చుతున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్--2047" విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణనుజఖ=జు (ప్రధాన పట్టణ ప్రాంత ఆర్థిక వ్యవస్థ),ూఖ=జు (ఉపనగర ప్రాంత ఆర్థిక వ్యవస్థ), =ూ=జు (గ్రామీణ వ్యవసాయ ప్రాంత ఆర్థిక వ్యవస్థ) ప్రాంతాలుగా విభజించి ఆయా రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి శాలువాలు, పండ్ల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కీసర తహసీల్దార్ యాదగిరి రెడ్డి తదితరులు పూలమాలలు సమర్పించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మాలతి, ఇన్‌చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఏఓ సుజాత, వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, సివిల్ సప్లైస్ డీఎం సుగుణాబాయి, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ సాంబశివరావు, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి కిషన్, డీటీఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం : సీఐ శ్రీనాథ్



శామీర్ పెట,జూన్02 (ప్రజాదర్బార్):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతిలో వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు సోమిరెడ్డి, శశివర్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీనునాయక్




మిడ్జిల్ జూన్ 2 ( ప్రజా దర్బార్ ):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శీను నాయక్ మాట్లాడుతూ కోట్లాది తెలంగాణ ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ మాజీ మరల పోయి తండా టీచర్ శివప్రసాద్ పెద్దగుండ తండా టీచర్ ఈ గీత మాధవి సర్పంచ్ శంకర్ నాయక్, మధు నాయక్, సిద్దు నాయక్, వాస్య నాయక్, చంధ్య నాయక్, నీలమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## వివిధ కార్యాలయ సముదాయం రంగురంగుల విద్యుత్ దీపాలతో కాంతులు

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయ సముదాయం రంగురంగుల విద్యుత్ దీపాలతో కాంతులు ఈనుతున్న దృశ్యం



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి - రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు






మంగళవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్ లు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సవివరంగా మంత్రులు అధికారులతో చర్చించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సాగునీటి రంగ అభివృద్ధి ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిర్మితమవుతున్న నీటిపారుదల ప్రాజెక్టు అయితే ఈ ప్రాంత రైతులకు వరంగా మార్పు చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 4 5 తేదీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టులను సందర్శించి వాటి పురోగతిని పరిశీలించనున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత వాటి ద్వారా సాగులోకి వచ్చిన కొత్త ఆయకట్టు రైతులకు కలిగిన ప్రయోజనాలు భవిష్యత్తు కార్యాచరణ దళితర అంశాలను సమగ్రంగా ముఖ్యమంత్రి కి అధికారులకు సూచించారు.

పర్యటనలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, రవాణా,వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనర్జీ ప్రాంతాలలో అవసరమైన ముందస్తు చర్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తాగు లేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజా ప్రతినిధులు అలాగే అధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. అలాగే ముఖ్యమంత్రి ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి తదితర అంశాలపై సుదీర్ఘంగా జరిపించే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

మహబూబ్నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి జానకితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వివరిస్తూ మహబుబ నగర్ జిల్లాలో కరివేన, ఉదండాపూర్ రిజర్వాయర్ల సందర్శన ఉంటుందని, సందర్శనకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ మంత్రులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ డి జానకి, ఆర్డీవో నవీన్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాలను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి




మహబూబునగర్, జూన్ 2( ప్రజాదర్బార్):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ స్టాల్ లో పదిమంది రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన రెడ్డి, అనిరుద్ రెడ్డి, నగర మేయర్ జి మమత, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

నవాబుపేట,మే 02 (ప్రజాద్ దర్బార్) నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ, రైతు వేదిక, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, వివిధ గవర్నమెంట్ ఆఫీసులలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు చందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఏళ్ళు పోరాటం అని రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని తెలిపారు అలాగే పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవియా నాయక్, ఉపసర్పంచ్ సునీత జగన్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు , ఏఈఓ ధర్మేందర్ ,మాజీ సర్పంచ్ రఘుగుప్త,మాజీ ఉపసర్పంచ్ నరసింహచారి, నాయకులు వాసు యాదవ్ ,మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, కృష్ణారెడ్డి, రాం మోహన్ రెడ్డి, సున్నాలు కృష్ణయ్య,సింగిల్ విండో డైరెక్టర్ నాగ అంజయ్య, వార్డ్ సభ్యులు లంబ వెంకటయ్య,ఎండి జాంగీర్, సత్యనారాయణ గౌడ్ , టీ నరేష్ మహేందర్ నాయక్,రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు



రాజాపూర్ ,మే 02 (ప్రజాద్ దర్బార్)రాజాపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,ఎమ్మార్వో కార్యాలయంలో ,పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే విధంగా పలు కార్యాలయల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.


ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఏళ్ళు పోరాటం అని రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాధాకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మి ,రాజాపూర్ సర్పంచ్ సంఘల అధ్యక్షుడు కావాలి రామకృష్ణ మరియు నాయకులు బచ్చిరెడ్డి,రమేష్ నాయక్, అచ్చయ్య, నత్తయ్య, నరహరి, సత్యనారాయణ,గోనెల రమేష్, విక్రమ్ రెడ్డి, యాదగిరి,రమణ,నజీమ్,ఆల్తాఫ్ ఆదిత్య మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## - ఈనెల 4 6 8 10 తేదీలలో గ్రామసభలు

## వార్డు సభలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం






మహబూబునగర్ అర్బన్, జూన్ 2( ప్రజా దర్బార్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారు ఉత్సవాల నిర్వహణతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 4,6,8,10 తేదీలలో గ్రామ సభలు వార్డు సభలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటు గ్రామ సభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్ నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే యల్ బి హరిప్రియ, జెడ్పి సీఈవో ఇన్చార్జి డిపిఓ వెంకటరెడ్డి డి ఆర్ డి ఓ నరసింహులు , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి వెంకటేష్, మునిసిపల్ కమిషనర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు .రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధత విస్తృతస్థాయి మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్పెషల్ ఇంటెన్సిటీ రీసన్ ప్రక్రియ పైన ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, మొక్కల పెంపకం పై చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రానున్న వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు అధికారులు అందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. గ్రామసభలలో రైతులకు ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పెంపకం, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసే సవల ను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# అమరుల త్యాగం ఫలితంగానే స్వరాష్ట్రంగా తెలంగాణ

## - రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## - శాబ్దాల సుదీర్ఘ పోరాటాలు ఎంతోమంది ఆత్మ బలిదానాల కారణంగా స్వరాష్ట్రం

మహబూబునగర్ రూరల్, జూన్ 2 (ప్రజాదర్బార్):దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, ఎంతోమంది ఆత్మబలిదానాలు, అమరుల త్యాగ ఫలితంగానే సొంత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అంత సులభంగా ఏర్పడలేదని మంత్రి మరోసారి పునరుద్ఘాటించారు. సరిగ్గా 12 ఏళ్ల కింద 2014 2న తెలంగాణ రాష్ట్రం అవతరించింది అన్నారు. ఈ ఆవిర్భావ ఉత్సవంలో భాగస్వాములు అవుతున్నందుకు మనమందరం సంబర పడాల్సిన అవసరం ఉందన్నారు .జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు, వివిధ రంగాల ప్రముఖులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం సాగిన మహోద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైసింగ్ 2047" విజన్ తో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పారదక్షక పాలన సమగ్ర ప్రగతి లక్ష్యాలతో ముందుకు సాగుతోంది అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక మరియు వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రతాపులను వాటి వడ్డీలను కట్టుకుంటూనే పాలనను పెట్టామని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణను ప్రార్థిస్తూనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రజాప్రయోజనాలే పరమావధిగా రాష్ట్ర అభివృద్ధి గేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వం కల్పించిన ప్రజానీకానికి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. మహోన్నత చరిత్ర కలిగిన మహబూబ్నగర్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక పథకాలు కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది అన్నారు. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే అభివృద్ధి ఫలాలు అందరికీ పంచే కార్యక్రమం అసిధారావృతంగా మహా యజ్ఞంగా కొనసాగుతున్నది అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్నగర్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పురోగతిని ఆయన తెలియజేశారు. అభయ హస్తం మహాలక్ష్మి పథకం కళ్యాణ



లక్ష్మి ,షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల పథకం, వ్యవసాయ రంగం రైతు భరోసా పథకం, సన్నాలకు 500 బోనస్, వరి ధాన్యం కొనుగోలు ప్రజా పంపిణీ వ్యవస్థ, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, రైతు బీమా పథకం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, భూ భారతి చట్టం, ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యార్థులకు అల్పాహార పథకం, ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి జూపల్లి తెలిపారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన వేడుకలు



జగిత్యాల, జూన్ 2, (ప్రజాధర్బార్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ అధికారులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడంలో సమిష్టిగా పనిచేయాలని అధికారులకు తెలిపారు.

# మాడ్గులలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం

మాడుగుల, జూన్ 2(ప్రజాదర్బార్)తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని బీఆర్ఎస్ పార్టీ మాడుగుల మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మాడుగుల మండల కేంద్రంలో తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందినదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేస్తుందని గుర్తు చేశారు. కెసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. వచ్చేది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.